క్లుప్తంగా

క్యాంపస్‌లో నూతన సంవత్సర వేడుకలు



తెయూ(డిచ్‌పల్లి) : తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ విభాగం కార్యాలయంలో కంట్రోలర్ ప్రొఫెసర్ ఎం.అరుణ ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సరం– 2023 వేడుకలను ఘనంగా నిర్వహించారు. కంట్రోలర్ అరుణ కేక్ కట్ చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షల నిర్వహణ, ఫలితాలు ప్రకటించే వరకు సిబ్బంది కృషి మరవలేనిదన్నారు. ఈ వేడుకల్లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయాగౌడ్, అడిషనల్ కంట్రోలర్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



సుభాష్‌నగర్ : రాష్ట్ర పశుసంవర్ధకశాఖ పరిధిలో పనిచేస్తున్న పశుమిత్రులకు వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర పశుమిత్ర యూనియన్ నాయకులు డిమాండ్‌చేశారు. ఈమేరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశుమిత్రలకు పారితోషికం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. 8 ఏళ్లుగా ఎలాంటి వేతనం లేకుండా పని చేస్తున్నామని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విన్నవించారు. జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, టీఏ, డీఏ అలవెన్సులు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

విద్యార్థినులకు దుస్తుల పంపిణీ



జక్రాన్‌పల్లి : మండలంలోని కలిగోట్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు క్రీడా దుస్తులను ఎస్‌ఎంసీ చైర్మన్ సత్యనారాయణ మంగళవారం పంపిణీ చేశారు. దాతలు మేదరి సూర్య, చరణ్‌లు ఆర్థికసాయంతో క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి గోపి, పీఈటీ యాదగిరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

పాఠశాలలో చోరీ

డిచ్‌పల్లి: మండలంలోని బీబీపూర్ తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చోరీ జరిగినట్లు హెచ్‌ఎం అరుణ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మన ఊరు– మన బడిలో భాగంగా పాఠశాలకు వచ్చిన పది రంగు డబ్బాలు (20 లీటర్లవి), ఫ్యాన్, ఇతర వస్తువులు చోరీకి గురైనట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని వెంటనే ఎంపీడీవో, ఎంఈవో, స్థానిక సర్పంచ్, ఎస్‌ఎంసీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి వారి సూచన మేరకు డిచ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు హెచ్‌ఎం తెలిపారు.

జిల్లా జడ్జిని కలిసిన సీపీ



ఖలీల్‌వాడి : నూతన సంవత్సరం సందర్భంగా పురస్కరించుకొని జిల్లా కోర్టు కార్యాలయంలో జిల్లా జడ్జి సునీత కుంచాలను సోమవారం పోలీస్ కమిషనర్ కె.ఆర్.నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

తపస్ క్యాలెండర్ల ఆవిష్కరణ



సిరికొండ : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నూతన సంవత్సర క్యాలెండర్లను తహసీల్దార్ గఫార్‌మియా ఆవిష్కరించారు. నోడల్ అధికారి రాములు, పీజీ హెచ్‌ఎంలు సీతాదేవి, కల్పన, లాల్‌సింగ్, గంగాధర్, తపస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగాధర్, మండలాధ్యక్షుడు నర్సింగ్‌రావు, శ్రీధర్, మోతీలాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి పూజలు

- కిటకిటలాడిన ఆలయాలు
- తరలివచ్చిన భక్తజనం

వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా సోమవారం అర్బన్, రూరల్ నియోజక వర్గాల్లో ఆలయాలు కిటకిటలాడాయి. ఆలయాల్ల ఉత్తర ద్వారం ద్వారా భక్తులను అనుమతించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.



నర్సింగ్‌పల్లి వేంకటేశ్వరాలయంలో గరుడ వాహనంపై ఊరేగుతున్న స్వామి



ఇందల్వాయి రామాలయంలో భజన



డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో ముస్తాబైన శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి



నర్సింగ్‌పల్లిలోని ఇందూరు తిరుమలలో స్వామి వారికి నివేదించిన 36 రకాల ప్రసాదాలు



డిచ్‌పల్లి ఖిల్లా ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు





తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రాంకిషన్‌రావు, ఎమ్మెల్సీ వీజీగౌడ్



సిరికొండలోని మైలారంలో..



సిరికొండలో లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో..



సిరికొండ మండలం హుస్సేన్‌నగర్‌లో



గుండారంలో..



ధర్మారం(బి)లోని శ్రీవెంకటేశ్వరాలయంలో..



డిచ్‌పల్లి ఏడవ బెటాలియన్ ఆలయంలో..



సారంగపూర్ రామాలయంలో భక్తులు

గ్రామీణాభివృద్ధిని పట్టించుకోని ప్రభుత్వం





సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు, డిచ్‌పల్లిలో నగేశ్ రెడ్డి..

పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం హైదరాబాద్‌లో ధర్నాకు బయలు దేరుతున్న కాంగ్రెస్‌నాయకులను పోలీసులు ఎక్కడికక్కడే అరెస్ట్ చేసి అనంతరం విడుదల చేశారు.



డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ వద్ద..



ఇందల్వాయిలో ..

26 కులాలను బీసీ జాబితాలో చేర్చవద్దు

నిజామాబాద్ నాగారం : ఆంధ్ర ప్రాంతానికి చెందిన 26 కులాలను తెలంగాణ బీసీ జాబితాలో చేర్చకూడదని బీసీఏ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు పల్లికొండ అన్నయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత తెలంగాణ, ఆంధ్ర ప్రాంతానికి చెందిన 26 కులాలను తెలంగాణ బీసీ జాబితా నుంచి తొలగించిందన్నారు. ఆ తొలగింపు సహేతుకమైందని అప్పటి ఉమ్మడి హైకోర్టు సమర్థించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్ సాయిలు, కార్యనిర్వాహక అధ్యక్షులు వై అనిల్ కుమార్, కార్యదర్శి జె సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు రాజు, బి.గోపి, కోశాధికారి పి.రమేష్ నాయకులు అడ్వకేట్ రవికుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధ్యక్షులు పల్లికొండ అన్నయ్య

శ్రీధర్ రెడ్డి మరణం తీరని లోటు

నిజామాబాద్ నాగారం : తెలంగాణ ఉద్యమకారుడు కవి, రచయిత, స్నేహశీలి డా. శ్రీధర్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాదులో మరణించారు. ఆయన సందర్భాల్లో నిజామాబాద్‌ను సందర్శించారని ఘనపురం దేవేందర్ అన్నారు. ఆయన మృతిపట్ల తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్, జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్, తెలంగాణ భాషా సాహితి సాంస్కృతిక వేదిక అధ్యక్షులు పంచరెడ్డి లక్ష్మణ్, ఎనిశెట్టి శంకర్, వీపీ చందన రావు, తిరుమల శ్రీనివాస్ ఆర్య, గుత్ప ప్రసాద్, సాయిబాబు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

గోవులకు పండ్లు పంపిణీ

నిజామాబాద్ అర్బన్ : వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా చైర్మన్ డాక్టర్ హనుమ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం గోవులకు వివిధ రకాల పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హనుమ గౌడ్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని నిజామాబాద్ టాటా షోరూమ్ వెనుకాల గణపతి ఆలయంలోని గోవులకు పండ్లు, కూరగాయలు తినిపించడం జరిగిందన్నారు.



వెలమ సంఘం అధ్యక్షుడికి సన్మానం



నిజామాబాద్ నాగారం : ఆల్ ఇండియా వెలమ సంఘం అధ్యక్షుడు కృష్ణమనేని పాపారావు, కార్యవర్గాన్ని సోమవారం జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు సన్మానించారు. జిల్లా వెలమ సంఘం కార్యవర్గ సభ్యులు, బంధువులు సోమవారం బైపాస్‌లో ఉన్న వెలమ సంఘంలోని కార్యాక్రమంలో పాల్గొన్నారు.

పీహెచ్‌డీ గ్రహీతకు సన్మానం



నిజామాబాద్ నాగారం : ప్రభుత్వ గిరిరాజ్ కళాశాలలో హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న మడపతి కుమారస్వామి ఇటీవల ఓయూ నుంచి డాక్టరేట్(పీహెచ్‌డీ) పట్టా పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం టీఆర్‌వీకేఎస్ విద్యుత్‌సంఘం జిల్లా అధ్యక్షులు శివాజీ గణేశ్ ఆధ్వర్యంలో జీజీ కళాశాల ఆవరణలో విద్యుత్‌శాఖ అధికారులు,ఉద్యోగులు గజమాలతో ఘనంగా సత్కరించారు.విద్యుత్‌శాఖ ఎస్‌ఈ రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ రాంమోహన్‌రావు, డీఈలు ఎండీ ముక్తార్, హెచ్‌ఓడీలు రమేష్ గౌడ్, దండు స్వామి,నాయకులు గంగారాంనాయక్, సురేష్, తోట రాజశేఖర్, రాజేంధర్ తదితరులున్నారు.

విద్యుత్‌శాఖ ఎస్‌ఈకి శుభాకాంక్షలు



నిజామాబాద్‌నాగారం : నూతన సంవత్సర సందర్భంగా విద్యుత్‌శాఖ ఎస్‌ఈకి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం తెలంగాణ పవర్‌డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఎస్‌ఈ రవీందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తోటరాజశేఖర్, జిల్లా అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, కార్యదర్శి కాశీనాథ్, కోశాధికారి శ్రీనివాస్, ఆర్ సుమిత, కృష్ణ, శ్రీనివాస్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపి

ధర్పల్లి : పిల్లలకు ప్రతి రోజూ ఇంటి వద్ద వ్యాయామాలు చేయిస్తే ఫలితం ఉంటుందని ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమ వారం ధర్పల్లి మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో దివ్యాంగ చిన్నారులకు వైద్య శిబిరం నిర్వహించారు. ఉపాధ్యాయులు సురేష్, మురళి ఉన్నారు.

రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

సుభాష్ నగర్ : పంట ఉత్పత్తులు విక్రయించేందుకు మార్కెట్లకు వచ్చే రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి పేర్కొన్నారు. తెలంగాణ మార్కెట్ యార్డ్స్ అడితి – కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్, వరంగల్ ఛాంబ ర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మరియు నిజామాబాద్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు సోమ వారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఎంపీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారికి సంబంధించిన వివిధ సమస్యలపై చర్చించారు. ఎంపీని కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి కమల్ కిషోర్ ఇనాని, మాస్టర్ శంకర్, గంప శ్రీనివాస్ ఉన్నారు.



ఎంపీ అర్వింద్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

సీఎంను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ సిటీ : సీఎం కేసీఆర్ అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ బిగాల కలిశారు. సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే సీఎంకు వివరించారు.



సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే గణేశ్ బిగాల

సమాచారం..

నేడు టీఎల్‌ఎం మేళా

కోటగిరి : కోటగిరి మండల విద్య వనరుల కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 3న ఎఫ్.ఎల్.ఎస్ తొలిమెట్టు టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్‌ఎం) మేళా నిర్వహించనున్నట్లు కోటగిరి ఎంఈవో నాగనాథ్ తెలిపారు. ఈమేళ మధ్యాహ్నం 12 గంటలకు కోటగిరి జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేళాలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్, జెడ్పీటీసీ శంకర్ పటేల్ పాల్గొంటారని చెప్పారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	55,000	వెండి (కిలో)	69,000
22 క్యారెట్స్	50,690		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	5	10	క్యాప్సికం	30	50
బెండకాయ	50	70	గాజరుగడ్డ	15	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	35	60	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	20	40	గోబిగడ్డ	10	20
వంకాయ	10	20	గోబిపువ్వు	15	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	20	40
పుదీనా	40	60			

– ఇందూరు

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	700

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్-1-ధమాకా (తెలుగు)-10.50, 01.35, 4.35, 7.25, 10.15
స్క్రీన్-2-అవతార-(తెలుగు)3డీ-12.30,7.15 10.40
స్క్రీన్-3- అవతార్-(తెలుగు) (3డీ)- 3.50

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1-కృషి -(తెలుగు) -9.50,4.20,10.50
ధమాకా -(తెలుగు)-1.20,7.50
స్క్రీన్-2-అవతార్(3డీ)-(తెలుగు)-10.10 2.10,6.10,10.10
స్క్రీన్-3- 18 పేజీలు-(తెలుగు)-11.15,2.15 10.40 - కొరమీను-(తెలుగు) -5.30
డ్రైవర్ జమున-(తెలుగు)-8.15
స్క్రీన్-4-టాప్ గేర్-(తెలుగు)-10.50,7.35
లక్కీ లక్ష్మన్-(తెలుగు) 1.35
సర్కార్(హిందీ)-4.30
రాజయోగం -(తెలుగు)-10.20

దేవి	ధమాకా
నటరాజ్	టాప్ గేర్
లలితామహల్	కృషి
శ్రీదేవి	నువ్వే నా ప్రాణం
విజయ్	అవతార్2(3డీ)-(తెలుగు)

సంక్షిప్తం

చిరస్మరణీయులు బర్దన్

నిజామాబాద్ అర్బన్ : మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, సమాచార చట్టం తేవటంలో కీలక పాత్ర పోషించిన కామ్రేడ్ బర్దన్ చిరస్మరణీయులని వక్తలన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో బర్దన్ వర్ధంతి సభ సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు భూమయ్య, సుధాకర్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని నాక్‌పూర్‌లో శాసనసభ్యులుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రజలకు బర్దన్ ఎంతో సేవ చేసాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు విఠల్‌గౌడ్, రఘురామ్, రంజిత్, నారాగౌడ్, పండరీగౌడ్ తదితరులు పాల్గొన్నారు. బర్దన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

గీత కార్మికుల పెన్షన్‌పై ఆంక్షలు ఎత్తేయాలి

సుభాష్‌నగర్ : గీత కార్మికుల పెన్షన్‌పై విధించిన ఆంక్షలు వెంటనే ఎత్తేయాలని తెలంగాణ గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షుడు విఠల్ గౌడ్ డిమాండ్‌చేశారు. ఈమేరకు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విఠల్‌గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు పెన్షన్‌కార్డులు పంపిణీ చేసినప్పటికీ.. పెన్షన్‌దారుల వారసులకు వాహనాలు ఉన్నాయనే నెపంతో పెన్షన్ ఇవ్వడం లేదని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సంతోష్ గౌడ్, బండి నారాగౌడ్, పండరిగౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.

ఆఫీసర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

సుభాష్‌నగర్: నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ – 2023కు గాను నూతన కార్యవర్గం ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు నల్లవెల్లి కుంట శ్రీనివాస్‌రెడ్డి, రాంప్రసాద్ సోమవారం తెలిపారు. క్లబ్ అధ్యక్షుడిగా జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా సీపీ నాగరాజు, అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్, టీఆర్‌ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, కార్యదర్శిగా గడ్కోల్ సంజీవరెడ్డి, కోశాధికారిగా ఏ శంకర్, సహాయ కార్యదర్శిగా బి రామరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏడాది పాటు కార్యవర్గం కొనసాగుతుందని వారు వెల్లడించారు. అనంతరం నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా పేద విద్యార్థుల కోసం దుప్పట్లు, నోట్‌బుక్కులు, పెన్సిళ్లు వారికి అందజేశారు.

పోతురాజులకు న్యాయం చేయాలి



నిజామాబాద్ నాగారం : రాష్ట్ర ప్రభుత్వం పోతురాజులకు న్యాయం చేయాలని నిజామాబాద్ నగర పోతురాజుల సంఘం అధ్యక్షులు సంతోషం అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. పోతురాజులకు ప్రతి నెల పింఛన్ ఇవ్వాలన్నారు. గ్రామాల్లో గ్రామదేవతల పూజారులుగా నియమించాలన్నారు. ఇళ్లు లేని వారికి ఇళ్లు కట్టుకోవడానికి సాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి అబ్బన్న, ఉపాధ్యక్షులు సదాశివ్, సాయిలు, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.